# కృత్రిమదిబ్బలకుసంబంధించిచెయ్యాల్సినమరియుచేయకూడనికార్యక్రమాలు

జో కె. కిళకుడన్, శోభా జో కిళకుడన్ మరియు రమ్య ఎల్.

**తీరప్రాంతాలలో కృత్రిమ దిబ్బల ఆధారంగా సమతుల్యమైన మత్స్య నిర్వహణ మరియు వినియోగం ఈక్రింది కారకాలపై ఆధారపడి ఉంటుంది.**

1. సరైన స్థలాన్ని ఎంపిక చేసుకోవడం మరియు వాటాదారుల ఒప్పందాలు.
2. దృఢంగా, మన్నికతో నిర్మించిన దిబ్బా యొక్క విభాగాలు
3. వాటాదారుల భాగస్వామ్యం, బాధ్యత మరియు యాజమాన్య పైఖరి.
4. తరచుగా నిర్వహణ పనులు చేపట్టడం, నాయకులు మరియు ARSC సభ్యులతో సందర్శనలు మరియు చర్చలు.
5. దిబ్బప్రాంతానికి తరచుగా అదనపు చేర్పులు, పొడిగింపులు మరియు తగినంత సమీక్ష తర్వాత, అవసరాన్ని బట్టి విస్తరణ.

**ఖచ్చితంగాఅనుసరించాల్సినముఖ్యమైనకార్యకలాపాలు**

a. చేపల పట్టుబడడం మరియు రాబడిపై రోజువారీ చేపల వేట లాగ్ఎంట్రీలను నివేదించడం మరియు నిర్వహించడం.

b. బాధ్యతాయుతమైన ఏజెన్సీల నుండి వాతావరణపు మరియు మత్స్యశాఖల యొక్క సూచనలను అనుసరించడం.

c. చేపలు పట్టేప్రదేశాలు మరియు కృత్రిమ దిబ్బలకు సంబంధించిన ఎప్పుడు చెయ్యాలో వివరించే చార్ట్ మరియు క్యాలెండర్ను క్రమంతప్పకుండా అప్డేట్ చేయడం.

d. కృత్రిమ దిబ్బల యొక్క కో-ఆర్డినేట్లను ప్రక్కనే ఉన్న మత్స్య కారగ్రామాలలోని మత్స్యకారులు అందరితో పంచుకోవడం.

e. దిబ్బల ప్రదేశాలకు పేరు పెట్టడం - దీని ద్వారా గుర్తుపట్టడం, పోలిక చూడడం మరియు డేటా రికార్డింగ్ సౌకర్యవంతంగా మారుతుంది.

f. కృత్రిమ దిబ్బల ప్రదేశాల యొక్క అభివృద్ధి లేదా సమస్యలపై ఇతర మత్స్యకార సభ్యులకు మరియు ARSC సభ్యులకు తెలియజేయడం.

g. ఏదైనా అవాంఛనీయ సంఘటన లేదా ప్రమాద వశాత్తు వలలు / రీఫ్ నిర్మాణాలకు నష్టం జరిగితే ARSC దృష్టికి తీసుకురావడం, .

h. దిబ్బ ప్రాంతం యొక్క విస్తరణ మరియు ఇన్‌స్టాలేషన్ నుండి ప్రతిమూడవ సంవత్సరానికి పరిశీలించడం, ఏదైనా ఏజెన్సీతో లేదా భాగస్వామ్యం పద్ధతి ద్వారా నిర్వహించడం.


i. అరుదైన నమూనాల సేకరణలు, పరిశీలనలు, సమూహాలు ఏర్పడే జంతుజాతులు మరియువాటి సంతానోత్పత్తి వివరాలను నమోదు చెయ్యడం

j. ఈ ప్రాంతాలలో చేపలు పట్టే సమయాలు, మధ్యలో ఇవ్వాల్సిన విరామ కాలాలను గమనించడం.


k. హుక్స్ అండ్ లైన్స్, ఉపరితల జిగ్‌ల వినియోగాన్ని, బ్రతికున్న జంతువులను ఎరగా సేకరించేందుకు ప్రోత్సహించడం.


l. మత్స్యకార కమ్యూనిటీలలో స్కూబా ఔత్సాహికులను ప్రోత్సహించడం మరియు వారిని కృత్రిమ దిబ్బ యొక్క సంరక్షకులుగా చేయడం; పర్యావరణ - పర్యాటకానికి అవకాశాలను ప్రోత్సహించడం.

m. వనరులు మరియు ఆవాసాలపట్ల మరిన్ని అనుబంధాలను మరియు యాజమాన్య వైఖరిని ప్రోత్సహించడం.



**చిత్రం 67.** కృత్రిమదిబ్బలపై ప్రవాహాల దిశ మరియు లోతుపై ఆధారపడి వినియోగించ బడుతున్న హుక్స్ & లైన్‌లు, బైటెడ్లైన్‌లు, ట్రోలైన్‌లు, డ్రిఫ్టిన్లెట్‌లు (ఉపరితల గిల్నెట్‌లు) మరియు బ్యాగ్నెట్ వలలు. చనిపోయి శిథిలమైన పోయిన చేపలు, మరియు వ్యర్థపదార్థాలు తగ్గి బ్రతికుంది ఎరగా వాడబడే చేపల లభ్యత పెరుగుతుంది





చిత్రం 68. రీఫ్ నిర్మాణాలను ఆరాధించడం మరియు దిబ్బల ప్రదేశాలకు పేరుపెట్టడం / గుర్తించడం వంటి కార్యకలాపాలు చూడవచ్చు. ఇది వారి జీవనోపాధిలో చేపల ఆవాసాల పునరుద్ధరణ యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది



చిత్రం 69. కృత్రిమ దిబ్బా యొక్క రోజువారీ నిర్వహణ

n. మత్స్యకారుల స్థాయిలో ప్రాజెక్ట్ - ఆధారిత కార్యక్రమాలను అభివృద్ధి చేయడం - పెంపకందారులు/స్పాన్ / సీడ్ర్యాంచింగ్ కార్యక్రమాలు, పనికిరాని వలలను శుభ్రపరచడం, ఎకో-టూరిజం మరియు పునరుద్ధరణ కార్యక్రమాలను ప్రోత్సహించడంలో CSR-మద్దతుగల నిధులను ఆహ్వానించడం.

o. మరిన్ని తీరప్రాంత పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు, సుస్థిరత శిబిరాలను అభివృద్ధి చేయడం.

p. చాటుగా చేపల వేటచేసే వ్యక్తులను గుర్తించి జరిమానా విధించడం, వారిని శిక్షించడం

q. ఏదైనా అవాంఛనీయ సంఘటనగానీ, ఉద్దేశపూర్వకంగా లేదా ప్రమాదవశాత్తు, లాగ్ బుక్‌లో మరియు ARSC కమిటీ నిర్వహించే రిజిస్టర్‌లలో కృత్రిమ దిబ్బల ప్రాంతంలో చట్ట విరుద్ధమైన

లేదా ఆమోదయోగ్యం కాని వలలను వాడితే రికార్డ్ చేయడం, ఆ తర్వాత వాటిని మత్స్యకారుల నాయకులకు సమర్పించి వారి సమ్మతితో మత్స్యశాఖ అధికారులకు నివేదించడం


r. ఒకప్రాంతంలోకృత్రిమదిబ్బఆధారితచేపలవేటనునియమబద్ధంగాచేసేగ్రామాలనిసంవత్సరానికి రెండుసార్లుగుర్తించివారినిసత్కరించడం.

**ఖచ్చితంగాని వారించాల్సిన కార్యకలాపాలు (చేయకూడనివి)**


1. పనికిరాని వాహనాలని కృత్రిమ దిబ్బల విభాగాలుగా అమర్చకపోవడం
2. అడుగుభాగాన ఉపయోగించకూడనివి - గిల్నెట్‌లు, ట్రామెల్నెట్‌లు, ట్రాల్నెట్‌లు, డ్రెడ్జ్‌లు, బాటమ్సీన్‌లు; ఇంకా పేలుడుపదార్థాలు.
3. దిబ్బప్రాంతాలకు సమీపంలో నిర్దేశించిన పరిమితుల్లో ట్రాలర్‌ల ద్వారా చేపల వేటకు అనుమతించకపోవడం
4. ఈప్రాంతాలలో పైనపేర్కొన్న వలల వినియోగాన్ని తగ్గిస్తూ హానికరమైన వలలను క్రమంగా నివారించడం
5. కృత్రిమ దిబ్బల ప్రాంతాలపై పాత లేదా చిరిగిన వలలను శుభ్రపరచడం
6. చేపలు పట్టడం కోసం లైట్లను ఉపయోగించి చేపలను ఆకర్షించవద్దు; దీనివల్ల నిల్వలు తగ్గుముఖం పడతాయి.
7. శైశవదశ మరియు అభివృద్ధి దశలలో ఉండే చేపలను వేటాడకపోవడం




**చిత్రం 70. సముద్రపు అడుగుభాగంలో అవాంఛితమైన, వ్యర్థపదార్థాలు వదిలిపెట్టడం అతిక్రమణ చర్య క్రింద భావించి నివారించాలి**



**చిత్రం 71. కృత్రిమ దిబ్బ ప్రదేశంలో అడుగు నుండి పదార్థాలను లాగే వలలను వాడకూడదు**



**చిత్రం 72. దిబ్బ ప్రాంతాలలో పెద్దబ్యాగ్నెట్‌లు, దిగువ భాగాన డ్రాఫ్ట్ మరియు డ్రాగ్ ఉన్న వలలను నివారించాలి**



**చిత్రం 73.** దిగువ పెట్టిన గిల్‌నెట్‌లు, ట్రామెల్నెట్‌లు, ట్రాప్నెట్‌లు మరియు డ్రిఫ్టిల్నెట్‌లు కృత్రిమ దిబ్బ యొక్క మనుగడకి చాలా హానికరం; దానివల్ల చేపల మృతదేహాలు పెట్టుబడి దిబ్బ యొక్క పరిసరాన్ని పాడుచేస్తాయి.

8. సంతానాన్ని కనబోయే బ్రూడర్లను ఉద్దేశపూర్వకంగా వేటాడవద్దు
9. విచ్ఛిన్నమైన వ్యర్థవలలు దిబ్బ యొక్క జంతుజాలాన్ని చెల్లాచెదురు చెయ్యకుండా జాగ్రత్త వహించడం
10. కృత్రిమ దిబ్బ ప్రాంతాన్ని లంగర్లు లేదా భారీవస్తువులతో లాగవద్దు.
11. ఉల్లంఘనను అతిక్రమించకుండా చూడడం, ఒకవేళ ఆలా జరిగితే నిర్వహణ మరియు పాలనపై విశ్వాసం విఫలమవుతుంది.
12. దిబ్బలపై ఆధారపడిన మత్స్యకారులు మైనారిటీగా ఉన్నప్పటికీ వారి అభిప్రాయాలు మరియు సూచనలను స్వాగతిచడం
13. లోతులేని, సమీప తీరప్రాంతాలలో దిబ్బలను ఏర్పాటు చెయ్యక పోవడం మంచిది
14. సంఘర్షణ లేదా బలహీనంగా ఉండే ప్రాంతాలలో రీఫ్‌లను ఏర్పాటు చేయకపోవడం
15. సముద్రపు గడ్డి, పగడపు దిబ్బలున్న ప్రాంతాలు, MPAలు, అభయారణ్యాలు (దిబ్బలు పరిరక్షణ కోసం ఉద్దేశించినవి తప్ప) మరియు పారిశ్రామిక సంస్థాపనల దగ్గర దిబ్బలను ఏర్పాటు చెయ్యకపోవడం.